ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం

# టీ-మీడియా

సామాజికం.. ప్రజల పక్షం...

సంపుటి : 31
సంచిక : 31
పేజీలు : 3

మంగళవారం, సెప్టెంబర్ 01, 2025

GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in

ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ



# దంచికొట్టిన వాన

**• పొంగుతున్న వాగులు**
**• పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేత**
**• పెరుగుతున్న మున్నేరు**

**టీ మీడియా ,సెప్టెంబర్ 1, ఖమ్మం :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఆదివారం అర్ధరాత్రి వర్షం దంచి కొట్టింది. సుమారు రాత్రి 12 గంటల నుండి సోమవారం తెల్లవారు వరకు ఎడతెరిపి లేకుండా వర్షం రావడంతో జిల్లాలోని వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. దీంతో పలు గ్రామాలకు రాకపోకలు నిలిపివేశారు. ఖమ్మం వద్ద మున్నేరు వాగు క్రమక్రమంగా పెరుగుతుండడంతో సిపి సునీల్ దత్ ఆదేశాల మేరకు త్రీ టౌన్ ఇన్ స్పెక్టర్ భాను ప్రకాష్ పరిశీలించారు.వాగును చూసేందుకు ఎవరూ రావద్దని హెచ్చరికలు జారీ చేశారు. చింతకాని మండలం రామకృష్ణాపురం వద్ద వాగు పొంగి ప్రవహిస్తుండడంతో ఖమ్మం - బోనకల్ మధ్య రాకపోకలు నిలిపివేశారు. ఖమ్మం అర్బన్ మండలం దంసలాపురం వద్ద వాగు పై నుండి నీరు ప్రవహిస్తు%శీ%డ డంతో పోలీసులు రాకపోకలు నిలిపివేశారు. రోడ్డుకు ఇరువైపుల భారీ గేట్లు ఏర్పాటు చేశారు. కామేపల్లి మండలం పొన్నెకల్లు వద్ద బుగ్గ వాగు ఉధృతంగా ప్రవహిస్తోంది. దీంతో కొత్త లింగాల %-% పొన్నకల్ గ్రామాల మధ్య రాకపోకలు తాత్కాలికంగా నిలిపివేశారు. ఏన్కూరు మండలం రేపల్లెవాడ %-% నాచారం గ్రామాల మధ్య వాగు పొంగి ప్రవహిస్తుండగా రాకపోకలు నిలిపివేశారు.



# రోడ్డుపై వరి నాట్లతో మహిళల నిరసన

**టీ మీడియా, సెప్టెంబర్ 1,ఖమ్మం రూరల్ :** ఖమ్మం రూరల్ మండలం తీర్థాల గ్రామం నుంచి పోలిశెట్టి గూడెం మద్దివారిగూడెంకు వెళ్లే ప్రధాన రహదారి డాక్యా తండా వద్ద పూర్తిగా దెబ్బతింది. గత కొద్ది రోజులుగా విస్తారంగా వర్షాలు కురుస్తుండటంతో గుంటలుగా మారి వరద నీరు వచ్చి చేరడంతో బురదమయంగా మారింది. చిన్నపాటి వర్షం వస్తే చిన్నపిల్లలు వృద్ధులు బయటకు వెళ్లలేని పరిస్థితి నెలకొందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిత్యం వ్యవసాయ పనులకు వెళ్లే రైతులు అదే రహదారి గుండా ప్రయాణం చేసే రెండు గ్రామాల ప్రజలు సైతం నానాయాతన పడుతున్నారు.సోమవారం గ్రామ రోడ్డు పరిస్థితి మరింత దారుణంగా తయారవడంతో తీవ్ర ఆగ్రహం చెందిన స్థానిక గిరిజన మహిళలు ఏకంగా ప్రధాన రహదారిపై వరి నాట్లు వేసి తమ నిరసన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు రహదారి పునర్నిర్మాణం చేపట్టాలని వారు కోరుతున్నారు.

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**• అదనపు కలెక్టర్లు డాక్టర్ శ్రీజ, శ్రీనివాస రెడ్డి**



**టి మీడియా,సెప్టెంబర్ 1,ఖమ్మం:**
ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి లు జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు, ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్లు మాట్లాడుతూ ప్రజావాణి దరఖాస్తు లను పరిశీలించి సత్వరమే పరిష్కరించాలని అధికారులకు సూచించారు. కల్లూరు మండలం చంద్రుపట్ల గ్రామానికి చెందిన పి. కావ్య తనకు కల్లూరు సాంఘిక సంక్షేమ గురుకులంలో 7వ తరగతి సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఆర్.సి.ఓ. కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. సింగరేణి మండలం విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీ, లింగం బంజర గ్రామస్థులు గ్రామంలో గతం నుంచి ఉన్న రోడ్డును ట్రాక్టర్ ద్వారా దున్ని చెడగొట్టిన వారిపై చర్యలు తీసుకోవాలని, రోడ్డును తిరిగి ప్రజా ప్రయోజనార్థం నిర్మించి అప్పగించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఎంపిడిఓకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం పార్శీబంధంకు చెందిన షేక్ ఆసియా తనకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఖమ్మం అర్బన్ మండలం వెలుగుమట్ల గ్రామానికి చెందిన జి.సత్యనారాయణ పుట్టకోట చెరువు 50 ఎకరాల పాటు ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చర్యలు తీసుకుంటూ చెరువు సుందరీకరణ, ఆధునీకరణ పనులు చేపట్టాలని దరఖాస్తు చేయగా కలెక్టరేట్ ఈ విభాగం సూపరింటెండెంట్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్షా రైనా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి సన్యాసయ్య, అధికారులు, పాల్గొన్నారు.

# విఘ్నేశ్వరుడిని దర్శించుకున్న భద్రాచలం ఎఎస్పి



**టి మీడియా, సెప్టెంబర్ 1,పినపాక ప్రతినిధి**: బూర్గంపాడు మండలంలోని సారపాక టసాకేతపురి) లో కొలువై ఉన్నటువంటి శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో అంగరంగ వైభవంగా బొజ్జ గణపతి నవరాత్రుల వేడుకలు నిర్వహిస్తున్నారు. నవరాత్రుల్లో భాగంగా ఆరవ రోజు సోమవారం శ్రీ లక్ష్మి గణపతి ఆలయంలో శివునికి రుద్రాభిషేకం నిర్వహించారు. రుద్రాభిషేకం పూజలో అర్చకులు, ఆలయ కమిటీ సభ్యులు కుటుంబ సమేతంగా పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ,శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నవరాత్రులలో భాగంగా ప్రతినిత్యం ప్రత్యేక పూజలు నిర్వహించడం జరుగుతుందని తెలియజేశారు. నవరాత్రులు ముగిసేంతవరకు ప్రతిరోజు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అన్నదాన కా ర్య క్ర మా ని కి బూర్గంపాడు మండల ప్రజలు ప్రత్యేకించి సారపాక పట్టణ ప్రజలు ఎంతగానో సహకరిస్తున్నారని వారికి తోచిన విరాళాలు ఇస్తున్నారని, కొందరు భక్తులు కూరగాయలు, బియ్యం, సరుకులు, వంటివి విరాళాలుగా అందిస్తున్నారని తెలియజేశారు. ప్రతిరోజు 700 మందికి పైగా భక్తులు అన్నదాన కార్యక్రమంలో పాల్గొంటున్నారని తెలిపారు.

శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో నవరాత్రులు జరుగుతున్న క్రమంలో ఆలయ కమిటీ సభ్యులు భద్రాచలం ఏ ఎస్ పి విక్రాంత్ కుమార్ సింగ్ ను ఆహ్వానించడంతో, సోమవారం శ్రీ లక్ష్మీ గణపతి విఘ్నేశ్వరుని దర్శించుకోవడానికి రావడంతో, ఆలయ అర్చకులు ఆలయ సంప్రదాయ ప్రకారం ఎ ఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ ని ఘనంగా సత్కరించారు అనంతరం ఆలయ అర్చకులు ప్రత్యేక పూజ నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు.



కామేపల్లి మండలం పండితాపురం లో ఇందిరమ్మ ఇల్లు మంజూరు పత్రం అందచేసిన నాటి సీఎం వైఎస్ రాజ శేఖర్ రెడ్డి,పాల్గొన్న నాటి మంత్రి వెంకటరెడ్డి (టి మీడియా,కామేపల్లి

# ప్రజావాణి పట్ల నిర్లక్ష్యం

## అధికారుల గైర్హాజరు



**టీ మీడియా, సెప్టెంబర్ 1, సింగరేణి ( కారేపల్లి):**
సింగరేణి మండల తహసీల్దార్ కార్యాలయంలో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమం అసలు ఉద్దేశ్యం కోల్పోతున్నది. ప్రజల సమస్యలను వినిపించి వెంటనే పరిష్కార మార్గాలు చూపించేందుకు రూపొందించిన ఈ వేదికలో సంబంధిత శాఖల ఉన్నతాధికారులు గైర్హాజరు కావడం అలవాటుగా మారింది.ప్రజావాణికి హాజరుకావాల్సిన అధికారులు బదులు కేవలం కింది స్థాయి సిబ్బందిని పంపి మొక్కుబడిగా కార్యక్రమాన్ని నెట్టేస్తున్న పరిస్థితి మండలంలో నెలకొంది. మరికొందరు అధికారులు అయితే రిజిస్టర్లో సంతకం పెట్టడం కోసం మాత్రమే వస్తూ, ప్రజల సమస్యలు వినకుండానే కార్యాలయం బయటే తిరుగుతూ వెళ్లిపోతున్నారు.ఈ నిర్లక్ష్య ధోరణి కారణంగా ప్రజలు తమ సమస్యలను నేరుగా అధికారుల దృష్టికి తీసుకెళ్లే అవకాశం కోల్పోతున్నారు. ఫలితంగా ప్రజావాణి ప్రభావం తగ్గిపోగా, కార్యక్రమంపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు జోక్యం చేసుకుని, మండల స్థాయిలో జరుగుతున్న

మిగతా 2లో



## పాఠశాల ప్రాంగణంలో వర్షపు నీరు

**టీ మీడియా ,సెప్టెంబర్ 1,అశ్వారావుపేట :** ప్రభుత్వ పాఠశాలల్లో పారిశుధ్యం మెరుగు పరచాలని,పరిసరాలు శుభ్రంగా ఉంచాలని ఉన్నతాధికారులు నెత్తి నోరు బాదుకున్నా క్షేత్రస్థాయిలో మాత్రం అవి కనిపించడం లేదు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని ఏకైక జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో గత రెండు రోజులు ఎడతెరిపిలేని వానలకు ప్రాంగణం మొత్తం నీటితో నిండిపోయింది. సోమవారం ఆ పాఠశాలను నవతెలంగాణ సందర్శించినసమయంలోఈదృశ్యాలుకనిపించాయి.విద్యార్థినులు,ఉపాధ్యాయులు కనీసం నడవడానికి సైతం భయపడుతున్నారు. పాఠశాల పై భాగంలో ఉన్న బాలురు ఉన్నత పాఠశాల,మైనార్టీ బాలికల గురుకుల పాఠశాలలు ప్రాంగణాలు ఎత్తుగా ఉండటంతో లోతట్టు లో ఉన్న బాలికల పాఠశాల ప్రాంగణంలో నీరు నిలిచి చెరువును తలపిస్తుంది.ఈ పాఠశాల చుట్టూ ప్రహరీ ఉండటం వర్షపు నీరు వెళ్ళే మార్గం సరిగా లేకపోవడం కూడా మరో కారణం. ఈ పాఠశాల ప్రాంగణం లో నీరు నిలవకుండా మట్టి తో నింపితే పరిష్కారం అవుతుందని ప్రధానోపాధ్యాయుడు నల్లపు కొండలరావు తెలిపారు.




## సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

**టీ మీడియా ,సెప్టెంబర్ 1, పెబ్బేరు:**
సోమవారంపెబ్బేరు మండలానికి చెందిన పేదలకు హాస్పిటల్ ఖర్చు నిమిత్తం ఎమ్మెల్యే మేఘారెడ్డి చొరవతో చెక్కులు పంపించడంజరిగింది. లబ్ధిదారులైన బజారు బాలరాజుకు 60000 వేల చెక్కు భాస్కర్ ఆర్ఎంపీ డాక్టర్ కు 35000 వేల చెక్కు పాతపల్లి చెందిన హైమావతి కి 10000 వేల చెక్కులు పంపించడం జరిగింది ఈ కార్యక్రమంలోవనపర్తి జిల్లా బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అక్కి శ్రీనివాస్ గౌడ్ మాజీ సర్పంచ్ సురేందర్ గౌడ్ బుర్ర మోని రాములు యాదవ్. పాతపల్లి మాజీ సర్పంచ్ రవీందర్ మార్కెట్ డైరెక్టర్ రామన్ గౌడ్ మోతే రాములు నరసింహ వినయ్ కుమార్ వడ్డే అంజి డైరెక్టర్ రాములు సత్తి దాబా రణధీర్ రెడ్డి 4 వార్డు యువ నాయకుడు శివకుమార్ తిరుపతయ్య మిర్చి వెంకటేష్ కాటమోని ఎంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



## వరద నీటితో రవాణా సమస్యలు

### విద్యానగర్ కాలనీ ప్రజల ఆవేదన

**టి మీడియా,సెప్టెంబర్ 1,చుంచు పల్లి:**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లాచుంచుపల్లి మండలంలోని విద్యానగర్ కాలనీ పంచాయతీ పరిధిలోని చింతలచెరువు వరద నీరు రాష్ట్ర రహదారిపై చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రతిరోజూ వందలాది మంది వాహనదారులు, విద్యార్థులు, కార్మికులు ఈ మార్గాన్నివినియోగించుకుంటుండగా, రహదారి పైకి చేరిన నీరు రవాణాకు ఆటంకంగా మారింది.స్థానికులు చెబుతున్న ప్రకారం, చెరువు ముందు భాగంలోని బఫర్ జోన్ పరిధిలో బౌహుళ అంతస్తుల నిర్మాణాలు జరగడం వల్లే వరద నీటి ప్రవాహం ఆగిపోతోందని, దీనివల్ల నీరు రహదారిపై నిలిచిపోతోందని ఆరోపిస్తున్నారు. ప్రజల ప్రాణ భద్రతకు ముప్పు వాటిల్లే పరిస్థితి ఏర్పడిందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.కాసులకు కక్కుర్తి పడి అధికారులు నిర్మాణాలను ఆపకుండా చూసేయడం, రాజకీయ నాయకుల ఒత్తిడి కారణంగా ఈ పరిస్థితి ఏర్పడింది. ఇప్పటికైనా అధికారులు మేల్కొని పరిష్కారం చూపకపోతే భవిష్యత్తులో మరింత ప్రమాదం తప్పద" అని స్థానికులుహెచ్చరిస్తున్నారు.ప్రజలు డిమాండ్ చేస్తూ, వరద నీటిని మళ్లించే విధంగా భారీ స్థాయిలో అంతర్గత డ్రైనేజీ వ్యవస్థను ఏర్పాటు చేయాలని, రహదారి రవాణా సౌకర్యాలు ఎటువంటి అంతరాయం లేకుండా చూడాలని కోరుతున్నారు.

# ఏజన్సీ వాసుల సమస్యలు పట్టని ప్రభుత్వం

### అండర్ రైల్వే బిడ్జీతో అవస్థలు - గిరిజన సంఘం



**టీ మీడియా, సెప్టెంబర్ 01, సింగరేణి (కారేపల్లి):**
ఏజన్సీలో ప్రజల సమస్యలు ప్రభుత్వాలకు పట్టటం లేదని, లింక్ రహదారులు, రైల్వే అండర్బ్రిడ్జీలు గిరిజనులను అవస్థల పాలు చేస్తున్నాయని తెలంగాణ గిరిజన సంఘం మండల అధ్యక్షులు అజ్మీర శోభన్నాయక్ ఆవేదన వ్యక్తం చేశారు.సోమవారం గిరిజన సంఘం ఆధ్వర్యంలో జ్యోత్రాంతండా సమీపంలో దక్షిణ మధ్య రైల్వే నిర్మించిన రైల్వే అండర్ బ్రిడ్జీ వర్షంతో నీటితో నిండి రాకపోకలు నిలిచిపోయాయి. ఆ బ్రిడ్జీని గిరిజన సంఘం నాయకులు పరిశీలించారు. ఈసందర్భంగా అజ్మీర శోభన్ నాయక్ మాట్లాడుతూ దక్షిణ మధ్య రైల్వే సిబ్బంది వేతన ఖర్చు తగ్గించుకునే పేరుతో రైల్వే గేట్లను తొలగించి జ్యోత్రాంతండా, మొట్లగూడెం, గాదెపాడు వద్ద అండర్ రైల్వే బ్రిడ్జీలను నిర్మించిందన్నారు. ఆ అండర్ బ్రిడ్జీ లు వర్షాకాలంలో చెరువులను తలపిస్తూ బ్రిడ్జీల గుండా రాక పోకలు నిలిచిపోతున్నాయన్నారు. పంట చేలకు అరకలు వేళ్లాలన్నా, విద్యార్థులు పాఠశాలకు, వైద్యం కోసం వాహనాల ద్వారా అండర్ బ్రిడ్జీల నుండి వెళ్ళాల్సి రావటంతో ఆ బ్రిడ్జీలు నీళ్లతో నిండి చేలకు వెళ్ళలేకపోతున్నారని తెలిపారు. దక్షిణ మధ్య రైల్వే, అండర్ బ్రిడ్జీల నుండి నీటిని తొలగించాల్సి ఉండగా ఆ పనులు చేయక పోవటంతో ఈ ప్రాంత ప్రజలు అవస్థలు పాలవుతున్నారన్నారు. గిరిజన ప్రాంతాలలో రహదారులు గుంతల మయంగా మారి వాహనాలు తిరగలేని పరిస్థితి ఉంది. చీమలపాడు – టేకులపల్లి రహదారి గుండా నిత్యం ఈ ప్రాంత ప్రజలు ప్రయణిస్తుంటారని ఆ రహదారి గుంతలు పడటంతో వాహనాలు వాటిలో పడి ప్రమాదాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజన్సీలో నెల కొన్న సమస్యలపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రమాదాలు జరగక ముందే అండర్ బ్రిడ్జీలలో ఎప్పటికప్పుడు నీటిని తొలగింపు చర్యలు చేపట్టాలన్నారు. ఈకార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు ధరావత్ వినోద్కుమార్, కోరం అప్పారావు, బానోత్ వెంకటేష్, భూక్య దళ్సింగ్, రమేష్, హిరాలాల్, స్వాతి తదితరులు పాల్గొన్నారు.



## వాగులో పంచాయతీ ట్రాక్టర్

**టీ మీడియా, సెప్టెంబర్ 1,లక్ష్మీదేవిపల్లి :**
లక్ష్మీదేవిపల్లి మండలంలోని హేమచంద్రపురం గ్రామ పంచాయతీకి చెందిన ట్రాక్టర్ ముర్రేడు వాగులో చిక్కుకుంది. రాత్రి కురిసిన భారీ వర్షానికి ముర్రేడువాగులో వరద నీరు భారీగా చేరింది. అయితే గత రెండు రోజుల క్రితం చెత్త డంపింగ్ చేయడానికి ముర్రేడు వాగు దగ్గరికి వెళ్లిన ట్రాక్టర్ ఇంజన్ మొరాయించడంతో ట్రాక్టర్ ఇంజన్, ట్రక్కును అక్కడే వదిలేసి గ్రామ సిబ్బంది వచ్చేశారు. సోమవారం తెల్లవారుజామున కురిసిన భారీ వర్షానికి వరద నీరు భారీగా రావడంతో వాగులో ట్రాక్టర్ ఇంజన్, ట్రక్కు చిక్కుకున్నాయి. అధికారుల నిర్లక్ష్యంపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు.



## గాదెపాడు పాఠశాలలో బ్యాగులు, మైక్ వితరణ

**టీ మీడియా, సెప్టెంబర్ 01, సింగరేణి (కారేపల్లి) :**
కారేపల్లి మండలం గాదెపాడు ప్రాధమికొన్నత పాఠశాల లో టీఎస్యూటీఫ్ నాయకులు బానోత్ మంగీలాల్ చోరవతో అతని మిత్రులు విద్యార్థులకు సోమవారం స్కూల్ బ్యాంగులు, పాఠశాలకు మైక్ సెట్ను వితరణ చేశారు. మను, తృప్తేష్ షా, రామన్, శీరిష, సంజయ్ పంచాల్ ఆర్థిక సాయంతో తీసుకవచ్చి బ్యాగులు, మైక్ సెట్లను కాంప్లెక్స్ హెచ్ఎం తేజావత్ శారధ చేతుల మీదిగా విద్యార్థులకు అందజేశారు. ఈసందర్భంగా గాదెపాడు పాఠశల హెచ్ఎం రసకట్ల మల్లేశ్వరరావు దాతలను అభినందించారు. ఈకార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు కేవీ కృష్ణారావు, ఉపాధ్యాయులు బిక్కు, కిషన్, మురళి, కృష్ణవేణి,పరమేష్ ,అంగన్వాడీ టీచర్ రాణెమ్మ, గ్రామపెద్దలు వేముల రామ్మూర్తి, కేలోత్ సూర్యకుమార్, గడిపర్తి వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిపట్ల నిర్లక్ష్యం

ప్రజావాణిపై కఠినమైన పర్యవేక్షణ చేపట్టి, హాజరుకాని అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. అలాగే, ప్రజావాణి ఉద్దేశాన్ని సక్రమంగా అమలు చేస్తూ, ప్రజల ఫిర్యాదుల పరిష్కారంపై స్పష్టతనిచ్చి ఈ కార్యక్రమానికి పూర్వ వైభవం తీసుకురావాలని పలువురు సూచిస్తున్నారు.



## కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం

### కాంగ్రెస్తోనే బీసీలకు న్యాయం - బీసీ సంఘం నాయకులు.

**టీ మీడియా, సెప్టెంబర్ 01, సింగరేణి (కారేపల్లి) :**
బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామన్నా హామీని అమలుకోసం అసెంబ్లీలో బీసీ బిల్లులు ప్రవేశపెట్టిని సీఎం రేవంత్రెడ్డి ప్రభుత్వానికి కృతజ్ఞత తెల్పుతూ బీసీ సంఘాల నాయకులు సోమవారం కారేపల్లిలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాలాభిషేకం నిర్వహించి మిఠాయిలు పంపిణి చేశారు. ఈసందర్భంగా నాయకులు మాట్లాడుతూ బీసీలకు సముచిత స్థానం దక్కాలని ఎన్నో ఏండ్లుగా ఎదురు చూస్తున్నారని, దానికి సీఎం రేవంత్ రెడ్డి నాయకత్నంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిఫలం అందించిందన్నారు. బీసీలు కాంగ్రెస్ వెన్నంటే ఉండి స్థానిక ఎన్నికలలో మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇమ్మడి తిరుపతిరావు, గడ్డం వెంకటేశ్వర్లు, పెద్దబోయిన ఉమాశంకర్, అడ్డగోడ ఐలయ్య, పోలగాని శ్రీనివాస్, బోళ్ల రమేష్, ముత్యాల సురేష్, గమిడి నరసింహారావు, అడప పుల్లారావు, కడారి ఉపేందర్, అనీఫ్, ఎండి యాకుబ్ పాషా, ఎస్కే పాష, పిట్టల వెంకటేశ్వర్లు, ఆదెర్ల రాములు తదితరులు పాల్గొన్నారు.

## నగేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే



**టీ మీడియా ,సెప్టెంబర్ 1 ,కొణిజర్ల:**
మండల పరిధిలోని చిన్నగోపతి గ్రామానికి చెందిన మనోజ్ కుమార్ ఇటీవల మృతి చెందిన విషయం విధాతమే.సోమవారం పగడాల నగేష్ ఇంటికి వచ్చి మనోజ్ కుమార్ చిత్రపటానికి పూలు వేసే నివాళులర్పించారు. అనంతరం నగేష్ ని కుటుంబాన్ని ఓదారుస్తూ ధైర్యం ఉండాలని ఆమె కోరారు. పుట్టిన వాడు గిట్టక మారడని ఎప్పుడైనా అందరూ చనిపోయేవారుమని ధైర్యంగా ఉంటూ బీటెక్ పూర్తి చేసిన చిన్న కుమారుడు మహేంద్ర ధోని యొక్క భవిష్యత్తు కోసం చూసుకోవాలని ఆమె అన్నారు. మనోజ్ కుమార్ చిత్రపటానికి నివాళి అర్పించిన వారిలో టిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు రైతు భరోసా కమిటి మాజీ చైర్మన్ కిలార్ మాధవరావు, కంది బండ రామారావు,మాజీ ఉప సర్పంచ్ దేరంగుల లక్ష్మయ్య,ఖాదర్ బాబు,బండారు కృష్ణ,వీరభద్రం,పగడాల వీరస్వామి,కొమ్ము జయపాల్, పొట్లపల్లి రామకృష్ణ,వెంకటేశ్వర్లు,రాజ్ కుమార్, బుర్రి కొండయ్య,సవల కృష్ణయ్య, వేణు ఉన్నారు.

## బహిరంగ సభను జయప్రదం చేయండి



**టి మీడియా, సెప్టెంబర్ 1పినపాక ప్రతినిధి**
:అశ్వారావుపేట నియోజకవర్గం, చంద్రుగొండ మండలంలోని బెండాలపాడులో బుధవారం జరిగే భారీ బహిరంగ సభను జయప్రదం చేయాలని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పిలుపునిచ్చారు.ఇందిరమ్మ ఇండ్ల గృహప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరవుతున్నారని, అనంతరం జరిగే భారీ బహిరంగ సభకు పినపాక నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఎస్సీ, ఎస్టీ , బీసీ మైనారిటీ ముఖ్య కార్యకర్తలు,నియోజకవర్గంలోని ఏడు మండలాల మండల అధ్యక్షులు, యూత్ కాంగ్రెస్, ఎన్ఎస్యుఐ నాయకులు,బూత్ ,గ్రామ కమిటీ అధ్యక్షులు, మహిళ నాయకురాళ్ళు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని కోరారు.

